**బాల బండారం**

# మడత మాటలు

మోచెర్ల శ్రీ హరికృష్ణ

*ఆంగ్లంలో టంగ్ ట్విస్టర్సు. తెలుగులో మడత మాటలు. ప్రయోగం పాతదే. రెండింటినీ కలిపే ఈ రచన కొత్తది. మీ సరదా కోసం సరదాగా– రచయిత*

శిష్టా వారి కనిష్ఠ పుత్రుడు
అష్టకష్టాలు పడి, హిస్టరీలో
ఫస్టుమార్క్ తెచ్చుకున్నాడు

హెడ్మాస్టర్‌కి ఇది మిష్టరీలా
కనిపించినా, వాడి పేరు బెస్ట్
స్టూడెంట్ లిస్టులో ఫస్టున
వేశాడు.

అంతవరకూ వేస్టు అనుకున్న
శిష్టా, విశిష్ట విద్యార్థి వేతనము,
గరిష్ఠ ప్రతిష్ఠ కూడా సంపాదించాడు.

---0---